రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## ఆర్‌బిఎల్ యజమానిని బ్లాక్‌మేయిల్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**యాలాల నవంబరు 27 ప్రభాతవార్త :**

డబ్బులు ఇవ్వాలంటూ బ్లాక్‌మేయిల్ చేస్తూ, వర్కర్లపై దాడికి పాల్పడిన వ్యకిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సంఘటన యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. యాలాల ఎస్‌ఐ.అరవింద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...యాలాల మండల పరిధిలోని జక్కెపల్లి గ్రామ శివారులో ఉన్న రాడికల్ బయో ఆర్గానిక్స్ లిమిటెడ్ (ఆర్‌బిఎల్)కంపెనీ సిఇఒ శ్రీనివాస్ రెడ్డిని అదే గ్రామానికి చెందిన పి.యాదిరెడ్డి గత కొంత కాలంగా వేధిస్తున్నాడు.కంపెనీ నుంచి వాయు,నీటి కాలుష్యం ఏర్పడుతోందని,తనకు డబ్బులు కావాలని లేదంటే కంపెనీపై లేనిపోని ఆరోపణలు చేస్తానని బ్లాక్‌మేయిల్ చేస్తున్నాడు.డబ్బులు ఇచ్చేందుకు కంపెనీ సిఇఒ నిరాకరించడంతో శనివారం యాదిరెడ్డి ఆర్‌బిఎల్ పరిశ్రమ వద్దకు వెళ్లి గలాటా చేయడంతో పాటు ఫ్యాక్ట రీ వర్కర్‌పై దాడిచేశాడు. డబ్బులు ఇవ్వకుంటే నీ అంతు చూస్తానని బెదిరింపులకు పాల్పడ్డాడని సిఇఒ శ్రీనివాస్‌రెడ్డి శనివారం పిర్యాదు చేశాడని ఎస్‌ఐ తెలిపారు. ఈ మేరకు సదరు వ్యకిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

## బస్‌షెల్టర్ నిర్మాణ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్లు

**కొడంగల్,నవంబర్ 27ప్రభాతవార్త :** కోస్గి రోడ్డు లోగల బాలుర వసతిగృహం సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న బస్‌షెల్టర్ నిర్మాణ పనులను మున్సిపల్ కౌన్సిలర్‌లు మధుసుదన్‌యాదవ్, రహేత్‌బేగం, మాజీ సర్పంచ్ రమేష్‌బాబు పరిశీలించారు. రూ.15లక్షల వ్యయంతో చేపట్టిన నిర్మాణ పనులను వారు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎమెృల్యే పట్నం నరేందర్‌రెడ్డి సహకారంతో బస్‌షెల్టర్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. బాలాజీనగర్,ఆర్యనగర్ ప్రాంతానికి చెందిన ప్రయాణికుల సౌకర్యార్థం బస్‌షెల్టర్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు.పనుల్లో వేగవంతంగా చేపట్టి నాణ్యతా ప్రమాణాలతో త్వరి తగతిన పూర్తి చేయాలని సంభందిత కాంట్రాక్టర్‌ను వారు ఆదేశించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు దస్తప్ప పాల్గొన్నారు.

# తాండూరుకు నిధుల వరద..!

### అభివృద్ధి పనులకు రూ.134కోట్లు మంజూరు
### త్వరలో మారనున్న తాండూరు రూపురేఖలు
### సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి కృతజ్ఞతలు



సీఎం కేసీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

**తాండూరు, నవంబరు 27, ప్రభాతవార్త :** తాండూరు ప్రాంత అభివృద్ధికి నిధుల వరద కురుస్తుంది. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చొరవతో తాండూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలతో పాటు పట్టణ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజురయ్యాయి. మొయినాబాద్ ఫాంహౌస్ స్టింగ్ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించిన ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి ముఖ్య మంత్రి కేసిఆర్ అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తాండూరు నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు ప్రత్యేకంగా రూ.134.50కోట్లు మంజూరు చేశారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం తరువాత ఆ నలుగురు ఎమ్మెల్యేలు ఆయా నియోజకవర్గాల అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరు కోసం సీఎం కేసీఆర్‌కు నివేధిక అందించిన విషయం తెలిసిందే. తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తాండూరు నియోజకవర్గంలో రూ. 400కోట్లకు సంబంధించి అభివృద్ధి పనులకై నివేధిక అందజేశారు. తాజాగా సీఎం కేసీఆర్ సహాకారంతో ఎమ్మెల్యేరోహిత్‌రెడ్డి జీఓ 369 ద్వార రూ.134 కోట్ల సీడీపీ నిధులు తీసుకురావడంపై తాండూరు ప్రాంత ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రసంశల జల్లు కురిపిస్తున్నారు. తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్ మండల అభివృద్ధికి ఏకంగా రూ.3కోట్లు నిధులు కేటాయించారు. తాండూరులో ఐటిఐ కళాశాల నిర్మాణానికి రూ. 3కోట్లు, తాండూరు మండల కేంద్రంతో పాటు కరణ్‌కోట్, నియోజకవర్గంలోని ఇతర 144గ్రామాలలో అభివృద్ధి పనులకు రూ. 78కోట్లు, బీసీ భవన్‌కు రూ.2కోట్లు, బంజారా భవన్‌కు రూ.1కోటి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు గదుల నిర్మాణానికి రూ. 1.50కోట్లు నిధులు కేటాయించారు. అదేవిదంగా తాండూరు మున్సిపల్ పరిధిలో ప్రతి వార్డుకు రూ.1కోటి చొప్పున 36 వార్డులకు రూ. 36కోట్లు, నూతన మార్కెట్ కమిటీ భవనానికి రూ. 10కోట్లు నిధులు కేటాయించారు. తాండూరు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పెద్ద ఎత్తున నిధులు సాధించడంపై పలువురు హర్షం చేస్తున్నారు. ఇచ్చిన మాట ప్రకారం తాండూరు ప్రాంత అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని, త్వరలో తాండూరు రూపురేఖలు మార్చబోతున్నారని అన్నారు. మరోవైపు తాండూరు నియోజకవర్గానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో రూ. 134.50కోట్ల నిధులు మంజూరు చేయడంపై ఆదివారం ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసి ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు.

## పరిశ్రమ బెదిరింపుల వల్లనే ఆత్మహత్యాయత్నం

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 27,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌద రిగూడ మండలంలోని బిబికె బిస్కెట్ పరిశ్రమ సిబ్బంది బెదిరింపుల వల్లనే తిరుమలేష్ ఆత్మహత్యాయత్నం చేశాడని ఆయన అన్న కృష్ణయ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పెర్కొన్నారు. తన తమ్ముడు గత ఐదు సంవత్సరాలుగా బిస్కెట్ పరిశ్రమలో పని చేసుకుంటు జీవనం సాగించేవాడు. ప్రస్తుత సంవత్సరం జులై నెలలో పరిశ్రమలో పని చేస్తుండగ ప్రమాదవశాత్తు ఎడమ చేతికి తీవ్రగాయాలు అయ్యాయి. తరుమలేష్‌కు పరిశ్రమ నుంచి పరిహారం చెల్లించి ఉద్యోగం పరిమనెంట్ చేస్తామని అప్పట్లో సిబ్బంది తెలిపారు. అయితే తిరు మలేష్ గత కొన్ని రోజుల నుంచి పరిశ్రమకు వెల్లి తనను మల్లి పరి శ్రమలో చేర్చుకోవాలని పరిహారం ఇప్పించాలని కోరారు. ఆదివారం కూడ ప్రతి రోజులాగే వెల్లి ఉద్యోగం, పరిహారం గురించి మెనేజర్ మల్లికార్జున్‌ను అడడగా ఉద్యోగం లేదు ఏమి లేదు నీ చావు నీవు చావుపో అని పంపించాడు. దీంతో మనస్తాపానికి గురైన తిరుమలేష్ తుమ్మలపల్లి శివారులో గల ఎల్లమ్మ దేవాలయం వద్ద ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. తీవ్ర గాయాలైన తిరుమలేష్‌ను చికిత్స నిమ్మిత్తం హైదరాబాద్ ఉస్మానియా ధవాఖనకు తరలించారు. తన తమ్ముడిపై దురుసుగ వ్యవహరించిన వ్యక్తులపై చర్యలు తీసుకుని తిరుమలేష్‌కు న్యాయం చేయాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో కృష్ణయ్య పెర్కొన్నారు. బిస్కెట్ పరిశ్రమ యాజ మాన్యంపై చర్యలు తీసుకోవాలని పలు కుల సంఘాలు డిమాండ్ చేశాయి.



ఆందోళన చేస్తున్న భూనిర్వాసితులు

## న్యాయం జరిగే వరకు పోరాడుతాం

**షాబాద్, నవంబర్ 27, ప్రభాతవార్త :** భూపరిహారం కోసం చందన్‌వెల్లి భూనిర్వాసితులు చేపడుతున్న ఆందోళన ఆదివారానికి 120 రోజుకు పూర్తి చేసుకుంది. ఈసందర్భంగా చందన్‌వెల్లి భూనిర్వాసితులు మాట్లాడుతూ అక్రమార్కులకు వంతపాడుతున్న అధికారులు వెంటనే అరు ్హలైన రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. మా తాతల కాలం నుండి భూమిని సాగుచేసుకుంటూ జీవనం సాగి స్తున్న కుటుంబాలను భూములు తీసుకుని పరిహారం చెల్లించకుండా రోడ్డుపాలు చేశారని ఆవేధన వ్యక్తం చేశారు. అక్రమార్కులకు నష్టపరిహారం చెల్లించి, అరు ్హలైన రైతులను నట్టేట ముంచారన్నారు. తమకు పరిహారం అందే వరకు ఆందోళన విరమించేదిలేదన్నారు. ఇప్పటికైన అధికారులు, ప్రజాప్రతి నిధులు స్పందించి అర్హులైన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో చందన్‌వెల్లి భూనిర్వాసితులు ఉన్నారు.

## నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం వెంటనే చేపట్టాలి

**-జలసాధన సమితి జిల్లా కన్వీనర్ ఎచ్ నర్సింహా**



సంతకాలు సేకరిస్తున్న జలసాధన సమితి నాయకులు

**బొంరాస్‌పేట్,నవంబర్27,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం జీఓ నంబర్ 69ని అమలు చేసి నారాయణపేట్, కొడంగల్ ఎత్తిపోతల పథకంను వెంటనే చేపట్టాలని బొంరాస్‌పేట్ మండలం నాందార్‌పూర్ గ్రామంలో జలసాధన సమితి జిల్లా కన్వీనర్ ఎచ్ నర్సింహ అన్నారు.ఎత్తిపోతల పథకంను అమలుచేయలంటూ నాందార్‌పూర్ గ్రామంలో రైతులు, యువకులు,ప్రజాప్రతినిధులతో సంతకాల సేకరణ కార్యక్రమం ను నిర్వహించడం జరిగిందని అన్నారు.సంతకాలు సేకరించి కేంద్ర జలశక్తి మంత్రి,రాష్ట్ర ముఖ్యమంత్రి,గవర్నర్‌కు పంపించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో గవర్నర్ 23.5.2014లో జీఓను జారీచేయడం జరిగిందన్నారు.జీఓ అమలు అయితే నారాయణపేట్ జిల్లాలో 10 మండలాలు సాగునీరుతో సస్యశ్యామ లం అయ్యేవని అన్నారు.ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వత ప్రభుత్వం ఈ జీఓను రద్ధుచేసి రైతులకు అన్యాయం చేసిందన్నారు.జూరాల ప్రాజెక్టులోని నికర జలాలతో మక్తల్,ఊట్కూర్,ధన్వాడ,నారాయణపేట, దామరగిద్ధ,మద్దూర్,కోస్గి, బొంరాస్‌పేట్, కొడంగల్,దౌల్తాబాద్ మండలాలకు లక్ష ఎకరాలకు సాగునీరు,త్రాగునీరు అందుతుందని అన్నారు.బొంరాస్‌పేట్ మండలానికి 6932 ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఇప్పటికైన సీఎం కేసిఆర్ ఈ ఎత్తిపోతల పథకం చేపట్లి కరువు జిల్లాలో వలసలను అరికట్టాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నాందార్‌పూర్ మాజీ సర్పంచ్ వెంకటయ్య,హరినాయక్, కిష్టప్ప, అంజిలయ్య, అనంతరాములు, నర్సిములు,రాములు,లక్ష్మణ్, మల్లేష్,బుగ్గయ్య, ఆశన్న, శివ కుమార్, శ్రీని వాసులు, హన్మయ్య,రైతులు,గ్రామప్రజలు పాల్గోన్నారు.

# ప్రజాస్వామ్య పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం

### టీపిసీసీ కార్యవర్గ సభ్యుడు శాబాద్ దర్శన్
### - టీఆర్‌ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి సీనియర్ నాయకులు ముత్యాలు
### - ఎన్కేపల్లి గ్రామ అధ్యక్షుడిగా ఎన్.రాజేష్,



కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు

**మొయినాబాద్, నవంబర్ 27, ప్రభాతవార్త :** దేశంలో ప్రజాస్వామ్య పాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని టీపిసీసీ కార్యవర్గ సభ్యుడు శాబాద్ దర్శన్ అన్నారు. మొయినాబాద్ మండలంలోని ఎన్కేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలోని కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలు, మండలంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అందరు కలిసి నూతన కమిటీని నియమించారు, ఎన్కేపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షునిగా రాజేష్‌ను ఏకగ్రీవంగా తీర్మాణించారు. ఈ సందర్భంగా టీపిసీసీ కార్యావర్గ సభ్యుడు శాబాద్ దర్శన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పాలన కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమౌతుందన్నారు. దేశంలో బీజేపి కుల, మతాలను రెచ్చగొట్టి ప్రజల్లో చిచ్చుపెడుతుందని, నిత్యవసర ధరలను పెంచి, సామాన్య ప్రజలను పీడించి పన్నులు వసూలుచేస్తున్నారన్నారు, పేదల వద్ద పున్నులు వసులు చేసి దేశంలోని బడా.బడా. పారిశ్రామికవేతలను టాక్స్‌లను తీసివేసి, రుణమాఫీలను ఇస్తున్నారని ఆ భారం తిరిగి దేశంలోని సామాన్య ప్రజలపై పడుతుందన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి తెలంగాణ ప్రజలను దోపిడి చేస్తున్నారని టీఆర్ పార్టీకి ప్రజలు తప్పకుండా ఓటమి జవాబు చెప్తారన్నారు. దేశంలోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని రాహూల్‌గాంధీ జోడో యాత్రతో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ పట్టిష్టమౌతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షునిగా ఎన్నికైన రాజేష్‌ను అభినందించారు, టీఆర్‌ఎస్ పార్టీలో పనిచేసిన సీనియర్ కార్యకర్త కుమ్మరి ముత్యాలు కాంగ్రెస్ పార్టీలోకి కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల సహకార సంఘం చైర్మెన్ చెంద్రారెడ్డి, ఎన్కేపల్లి సర్పంచ్ చెందన, ఎంపీటీసి రవిందర్ రెడ్డి, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మర్రి రవిందర్ రెడ్డి, గన్నేపాగ నర్సింగ్ రావు, మండల బీసిసెల్ అధ్యక్షులు గణేష్ గౌడ్, మాజి సర్పంచ్‌లు అమ్మర్‌నాథ్ రెడ్డి, రాములు, వాసుదేవ్, మాజి ఎంపీటీసీలు యాదయ్య, ఎన్‌ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షులు మధు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నిరంజన్ గౌడ్, బాకారం గ్రామ అధ్యక్షులు అనీల్ ముధిరాజ్, బండి శేఖర్ ముధిరాజ్, సురంగల్ నిర్దుల మహేందర్ రెడ్డి, నక్కలపల్లి అంజి, ఎన్కేపల్లి గ్రామ కమిటి వర్కింగ్ ప్రసిడెంట్‌లుగా పద్మారావు,పి.మల్లేష్, శ్రావణ్ రెడ్డి, రామ్‌చెందర్, ఉపాధ్యాక్షులు చేవెళ్ల అనీల్, కుమ్మరి శ్రీకాంత్, జనరల్ సెక్రెటరిగా మల్లేష్, కుమ్మరి దేవేందర్, ఆర్గనైజింగ్ సెక్రెటరి చిట్టిబాబు, యుత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులుగా శివకుమార్ ఏకగ్రీవంగా నియమించారు. మండలంలోని వివిధగ్రామాల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



నూతన గ్రామ కమిటీ నియామకంలో పాల్గొన్న శాబాద్ దర్శన్, మరియు కాంగ్రెస్ నాయకులు



దర్గా వద్ద గ్యార్వి ఉత్సవాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు,తదితరులు

## మత సామరస్యానికి ప్రతీక గ్యార్వి ఉత్సవాలు

**మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు**

**శామీర్‌పేట, నవంబరు 27, ప్రభాతవార్త :** మత సామరస్యానికి ప్రతీక గ్యార్వి ఉత్సవాలు జరుగుతున్నట్లు తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు పేర్కొన్నారు. తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని సింగాయిపల్లి (8వ వార్డు)లోని చెల్లా దర్గా వద్ద గ్యార్వి ఉత్సవాలు నిర్వహించారు. దీనిలో పాల్గొన్న తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావును, స్థానిక కౌన్సిల్ సురేశ్‌ను ముస్లీం సోదరులు ప్రార్థనలు నిర్వహించి వారిని సన్మానించారు. ఈ సందర్భంగ చైర్మన్ కె. రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ గ్యార్వి ఉత్సవాలు హిందూ ముస్లీంల ఐక్యతకు నాంది నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు నాయకులు నర్సింగ్‌రావు, సారధి, శ్రీనివాస్, జాఫర్, అబ్దుల్, షాద్దుల్, షారుఖ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్‌గౌడ్

## పార్టీ బలోపేతమే లక్ష్యం: కర్నాటి రమేష్‌గౌడ్

**యాచారం,నవంబర్ 27, ప్రభాతవార్త :** మండలంలో టిఆర్‌ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని టిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆదేశానుసారం మండల కమిటీ సూచన మేరకు మంథన్ గౌరెల్లి, నక్కర్త మేడిపల్లి, నందివనపర్తి, చింతపట్ల, కేస్లీతండా గ్రామాల్లో పార్టీ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా, సంక్షేమ పథకాలను సద్వినియోగం, ప్రజల్లో చైతన్యం, ప్రభుత ్వ పథకాలపై ప్రజల ఆదరణ వంటి విషయాలపై సమావేశంలో చర్చించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలో ప్రధాన కార్యదర్శి పాశ్చ భాషా, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు, ఆట వస్తువుల పంపిణీ

**యాచారం,నవంబర్ 27, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని మొండిగౌరెల్లిలో ఆదివారం డిఆర్‌డివో, టాటా ఏరోస్పేస్, ఆర్‌సిఐ శాస్త్రవేత్తల బృందం స్వేరోస్ సర్కిల్‌ను సందర్శించి 40 మంది విద్యార్థులకు ఆట వస్తువులు, స్టేషనరీ, సుమారు రూ. 30 వేలు విలువ చేసే నోట్ పుస్తకాలను,మ్యాట్లు అందజేశారు. అదే విధంగా భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గ్రామంలోని విద్యార్థులతో ఆట పాట నిర్వహించి కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ నాయకులు రవీందర్, ప్రవీణ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా అందించాల్సిన విద్య, వైద్యం అందించకుండా పనికిరాని ఉచిత పథకాలు అంటూ ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. అలాగే స్టడీ సర్కిల్‌కు సహాయం చేసిన శాస్త్రవేత్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమాండర్స్, స్వేరోస్ నాయకులు ప్రవీణ్, ప్రశాంత్ శేఖర్, నరేష్, చిన్న, మహేందర్, భాస్కర్, లోకేష్, చంద్రకాంత్, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, క్రీడా సామాగ్రి అందజేస్తున్న దృశ్యం



నియామకపత్రం అందజేస్తున్న గణేశ్‌నాయక్, మహేశ్‌గౌడ్, సురేశ్‌నాయక్

## కాంగ్రెస్‌పార్టీ ఎస్‌టీ సెల్ అధ్యక్షుల నియామకం

**ఘట్‌కేసర్, నవంబర్ 27, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ మేడ్చల్ నియోజకవర్గంలోని పలు మండలాలు, మున్సిపాలిటీకి ఎస్‌టీ సెల్ అధ్యక్షులను నియమించారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ పవర్‌గ్రిడ్ వద్ద మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ సమక్షంలో ఆదివారం జరిగిన సమావేశంలో మేడ్చల్ జిల్లా ఎస్‌టీ సెల్ అధ్యక్షులు తేజవత్ గణేశ్‌నాయక్, నియోజకవర్గ అధ్యక్షులు నానావత్ సురేశ్‌నాయక్‌ల ఆధ్వర్యంలో నూతన అధ్యక్షులకు నియామకపత్రాలను అందజేశారు. ఘట్‌కేసర్ మండల ఎస్‌టీ సెల్ అధ్యక్షులుగా బానోత్ శ్రావణ్‌నాయక్, ఘట్‌కేసర్ మున్సిపల్ అధ్యక్షులుగా వాంక్‌డోతతు లోకేశ్‌నాయక్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులుగా మాలోతు సైదానాయక్, మూడుచింతలపల్లి మండల అధ్యక్షులుగా దారావత్ నరేశ్‌నాయక్‌లు నియమితులయ్యారు. ఎస్‌టీ విభాగాన్ని మరింత బలోపతం చేయడానికి కొత్త అధ్యక్షులు కృషి చేయాలని మహేశ్‌గౌడ్ సూచించారు. ఈసమావేశంలో మండల బీసీ అధ్యక్షులు మెట్టు రమేశ్, శ్రీబాలాజీదేవస్థానం మాజీ డైరక్టర్ బొక్క ఆనంద్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు వేముల లక్ష్మయ్యగౌడ్, గుర్జకుంట నర్సింహ్మా, గ్రామకాంగ్రెస్ అధ్యక్షులు వేముల రాజు గౌడ్, నాయకులు కేశపావుల వినోద్‌కుమార్, గడ్డం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలకు బహుమతుల అందజేత

**మేడ్చల్, నవంబర్ 27. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామంలో సర్పంచ్ బాబు యాదవ్ ఆధ్వర్యంలో పూడూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించి, టోర్నీలో గెలుపొందిన విజేతలకు సర్పంచ్ బహుమతులను ఆదివారం సాయంత్రం అందజేశాడు. గ్రామంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో 7 జట్లు పాల్గొనగా అందులో విజేతగా పరమేష్ గౌడ్ జట్టు నిలువగా, రన్నర్‌గా శ్రీకాంత్ యాదవ్ జట్టు నిలిచింది. వీరికి టోర్నీ కప్‌తో పాటు విజేత జట్టుకు రూ 10 వేలు, రన్నర్ జట్టుకు రూ 5 వేల బహుమతిని సర్పంచ్ అందజేశాడు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేష్, వార్డు సభ్యులు శశికుమార్, శ్రీకాంత్, మాణిక్యం, నాయకులు దేవేందర్, బాబు, ఎల్లమేశ్వర్, మదుసూధన్, ఆర్గనైజర్లు పరమేష్ గౌడ్, భాస్కర్, సాయి, మధు తదితరులు పాల్గొన్నారు.



విజేతకు బహుమతిని అందజేస్తున్న సర్పంచ్ బాబు యాదవ్

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**ఘట్‌కేసర్, నవంబర్ 27, ప్రభాతవార్త:** సీఎం సహాయనిధితో పేదలకు వైద్య ఆర్థిక సాయం అందుతుందని మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ కొమ్మిడి అనురాధ రాఘవరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 5వ వార్డులోని సాయినగర్‌కాలనీలో ఆదివారం లబ్ధిదారుకు సీఎం ఆర్‌ఎఫ్ చెక్కును అమె అందజేశారు. కాలనీకి చెందిన మౌనిక ఇటీవల అనార్యోగంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా బిల్లు అధికం కావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి ధరఖాస్తు చేసుకుంది. మంత్రి మల్లారెడ్డి సహకారంతో రూ.60 వేలు సిఎం ఆర్‌ఎఫ్ ద్వారా మంజూరు కాగా ఆమెకు అందించారు. స్థానిక కౌన్సిలర్ అనురాధ స్థానిక నాయకులతో కలిసి సాయినగర్‌లోని మౌనిక ఇంటికి వెళ్లి రూ.60 వేలు సిఎం ఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు. ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా ప్రజలకు ఆర్థిక ంగా మేలు కల్గించేలా చర్యలు తీసుకుంటుందని ఆమె పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో 5వ వార్డు టిఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షులు పొత్కని మల్లికార్జునరాజు, కొమ్మిడి ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



సాయినగర్‌లో సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న కౌన్సిలర్ అనురాధ

## బీసీ భవన్‌కు నిధుల కేటాయింపు అభినందనీయం

### బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్

**తాండూరు, నవంబరు 27, ప్రభాతవార్త :** తాండూరులో బీసీ సమీకృత భవనం నిర్మాణానికి నిధులు కేటాయించడం అభినందనీయమని జాతీయ బీసీ సంఘం కార్యవర్గ సభ్యులు, తాండూరు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్ అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తాండూరులో బీసీ సమీకృత భవనం ఏర్పాటుకు బీసీ సంఘం ఆద్వర్యంలో ఎంతో కృషి చేయడం జరిగిందని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో తాండూరులో బీసీ భవనం ఏర్పాటుకు రూ.2కోట్లు నిధులు కేటాయిండం చాలా సంతోషకరమని అన్నారు. నిధుల కేటాయింపుకు కృషి చేసిన ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి బీసీ సంఘం ఆద్వర్యంలో ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా వెంటేనే బీసీ భవన నిర్మాణానికి భూమిని కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని రాజ్ కుమార్ ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం

### కన్నుల పండువగా స్వామివారి ఊరేగింపు



స్వామివారి ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

**తాండూరు, నవంబరు 27, ప్రభాతవార్త :** అయ్యప్ప స్వామి ఆలయ 27వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం తాండూరులో ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 9గంటలకు స్వామి ఊరేగింపు కార్యక్రమం ప్రారంభించారు. స్వామి వారిని రథంలో ఉంచి దేవాలయం నుండి గ్రీన్‌సిటీ, పాత తాండూరు, మర్వాడిబజార్, గాంధీచౌక్, నెహ్రూగంజ్, ఇందిరాచౌక్, బస్టాండ్ మీదుగా అయ్యప్ప దేవాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. దారి పొడువునా అయ్యప్ప భక్తులు భజనలు చేస్తూ ఆడిపాడారు. అయ్యప్ప స్వాములు, చిన్నారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగిన స్వామివారి ఊరేగింపు శోభాయమానంగా సాగింది. ఊరేగింపులో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం రాత్రి 7గంటలకు ఆలయంలో స్వామివారి 18మెట్ల పూజలను భక్తిశ్రద్దలతో నిర్వహించారు. మరోవైపు మద్యాహ్నం పట్టణంలోని భద్రేశ్వర దేవాలయంలో ఉమేష్ భక్తులకు అల్పాహార వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, జైపాల్‌రెడ్డి, బస్వరాజ్, నరహారి, శ్రీనివాస్‌గౌడ్, కొంపల్లి రమేష్, మనోహార్, భద్రేశ్వర్, బసిరెడ్డి, నవీన్, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు లేని వారందరు దరఖాస్తు చేసుకోవాలి

### చైర్మన్ కొండల్ రెడ్డి



ఓటరు నమోదు కేంద్రాన్ని సందర్శించి యువకులకు దరఖాస్తు ఫారాలను అందజేస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 27, ప్రభాతవార్త:** అర్హులైన వారందరు ఓటు హక్కు కొరకు పేర్లు నమోదు చేసుకోవాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడ జడ్పీ పాఠశాలలో ఆదివారం ఓటరు నమోదు కేంద్రాన్ని చైర్మన్ సందర్శించి ఓటరు నమోదు పత్రాలను యువకులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 18 సంవత్సరాల వయస్సు కల్గిన వారందరు ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మున్సిపల్ పరిధిలో 26 ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాదాపు 280 దరఖాస్తులు ఓటరు నమోదు కొరకు అందాయనితెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు బాలరాజ్, వనజ, కవిత, సబిత, వినయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ వ్యక్తిని ఆదుకోవాలి

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 27,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని బిస్కెట్ పరిశ్రమలో విధులు నిర్వహిస్తు గాయాలపాలైన తిరుమలేష్ తనకు మల్లి ఉద్యోగం కల్పించాలని కోరారు. దీంతో పరిశ్రమ సిబ్బంది నిరాకరించడంతో ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. తిరుమలేష్‌ను పూర్తి స్థాయిలో ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. పరిశ్రమ సిబ్బంది వేదింపుల వల్లనే తిరుమలేష్ ఆత్మహత్యయత్నం చేసినట్లు ఆయన తెలిపారు. యాజమాన్యం స్పందించి తిరుమలేషకు పూర్తి వైద్యం చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రకటన చేసిన వారిలో సీపీఐ మండల కార్యదర్శి వెంకటేష్, మంజుల, సుధాకర్, లింగం, చెన్నయ్య తదితరులు ఉన్నారు.

## రాజ్యాంగంతోనే ప్రజలకు సమాన హక్కులు

**ఘట్‌కేసర్, నవంబర్ 27, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అగ్రగామి అని టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి-మేడ్చల్ జడ్పీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 85వ వారం నిత్యపూలమాల కార్యక్రమం నిర్వహించారు. హరివర్ధన్‌రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పిబిఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవంలో రాజ్యాంగ పీఠికపై నాయకులు ప్రతిజ్ఞ చేశారు. అంబేద్కర్ పరిశోధనలు చేసి రూపొందించిన భారత రాజ్యాం గం 1949 నవంబర్ 26 నుంచి అమలులోకి వచ్చిందని హరివర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశంలో ప్రజలకు సమానత్వం, లౌకికత్వం, కులమతాలకు అతీతంగా జీవించాలని రాజ్యాంగఫలాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులకు చేరాలని అంబేద్కర్ ఆకాంక్షించారని తెలిపారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు అంజనేయులు, ముత్యాలుయాదవ్, ఆనంద్‌రెడ్డి, రాజేందర్‌గౌడ్, బద్రి, సంజీవరెడ్డి, నర్సింగ్‌రావు, బలరాం, అనిల్, విష్ణు, భరత్‌కుమార్, నితిన్, కేతన్ తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేస్తున్న జడ్పీకాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ హరివర్ధన్‌రెడ్డి

# తాండూరు ప్రాంత అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి అభినందనీయం

### మండల టిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్



మాట్లాడుతున్న టిఆర్ఎస్ నాయకులు

**పెద్దేముల్,నవంబరు 27, ప్రభాతవార్త:** సిఎం కేసిఆర్ ఆశీస్సులతో తాండూరు ప్రాంత అభివృద్ధికి రూ.134.50 కోట్ల నిధులు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డికే దక్కిందని మండల టిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, యంపిటీసిల ఫోరం రాష్ట్ర ఉపాధ్యాక్షులు వెంకటేష్ చారీ, సీనియర్ నాయకులు రుక్మాపూర్ మాజీ సర్పంచ్ రమేష్ అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని టిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిజేపి పార్టీ కొనసాగించిన ఎమ్మెల్యేల బేరసారాలకు తలొగ్గని తాండూరు ముద్దుబిడ్డ పైలెట్ రోహిత్‌రెడ్డి అని అన్నారు. బిజేపి పార్టీలోకి వస్తే 100 కోట్లతో పాటు,ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్లు కమీషన్‌ను అదనంగా ఇస్తామన్న వాటన్నింటికి తలొగ్గక తాండూరు ప్రాంత అభివృద్ధి, ప్రజాసంక్షేమమే ధ్యేయమని చాటిచెప్పిన ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అని అన్నారు. తెలంగాణ ఆత్మ గౌరవాన్ని కాపాడిన ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని మునుగోడు సభలో లక్షలాది మంది ముందు సిఎం కేసిఆర్ అభినందించడం హర్షనీయమని అన్నారు. సిఎం కేసిఆర్ మనసు దోచి తాండూరు ప్రాంత అభివృద్ధికి రూ. 400 కోట్లు కావాలని విన్నవించిన ఎమ్మెల్యేకు మొదట విడతగా రూ.134.50 కోట్ల నిధులు మంజూరు చేసారని గుర్తుచేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామ పంచాయతీకి రూ. 50 లక్షలు, తాండూరు పట్టణంలోని ప్రతి వార్డుకు రూ.కోటి రూపాయిలు కేటాయించడం జరిగిందని అన్నారు. తాండూరు ప్రాంత ముద్దు బిడ్డ పైలెట్ రోహిత్‌రెడ్డికి ప్రజాదీవేనలతో మరోసారి పట్టం కట్టాలని ఆకాంక్షించారు. మరోసారి రోహిత్‌రెడ్డికి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే మంత్రిగా కావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. స్వలాభం కోసం ఆశించకుండా తాండూరు ప్రాంత అభివృద్ధి, ప్రజాసంక్షేమమే తన ధ్యేయమని ముందుకు సాగుతున్న మహోన్నతమైన నాయకుడు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సి.రంగయ్య, రైతుబందు అధ్యక్షుడు క్రిష్ణ గౌడ్, పెద్దేముల్ టిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షుడు డివై ప్రసాద్, నాయకులు పరియాద ఉపేందర్, నాగులపల్లి, యం. శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, మల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, బంగ్లా రఘు తదితరులు పాల్గొన్నారు.



నిరూపయోగంగా ఆర్ఓ వాటర్‌ప్లాంటు

## కేజిబివిలో నిరూపయోగంగా ఆర్ఓ వాటర్‌ప్లాంటు

### విద్యార్థుల అస్వస్థతకు తాగునీరే కారణం !

**పెద్దేముల్, నవంబరు 27,ప్రభాతవార్త:** పెద్దేముల్ మండల పరిధిలోని మారెపల్లి కేజిబివిలో ఆర్ఓ వాటర్‌ప్లాంటు నిరూపయోగంగా మారింది. ఫలితంగా తాగునీటితోనే 12 మంది విద్యార్థుల అస్వస్థానికి కారణమని వైద్యసిబ్బంది అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మారెపల్లి కేజిబివిలో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు సుమారు 275 మంది విద్యార్థినీలు విద్యనభ్యసిస్తున్నారు. శుక్రవారం భోజనం చేసిన అనంతరం 12 మంది విద్యార్థులు కడుపునొప్పి, వాంతులతో భాధపడుతు అస్వస్థకు గురయ్యారు. గమనించిన పాఠశాల ప్రిన్సిపాల్ వారిని అసుపత్రికి తరలించారు. వారిలో ఎనిమిది మందికి చికిత్స చేసి వెంటనే పంపించారు. మిగతా నలుగురిని శనివారం డిశ్చార్జి చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. అయితే గత రెండు సంవత్సరాలుగా ఆర్ఓ వాటర్ ప్లాంటు నిరుపయోగంగా మారడంతో అప్పటి నుంచి కాచి చల్లార్చిన నీటిని విద్యార్థులకు అందజేస్తున్నారు. కొందరు విద్యార్థులు కాచి చల్లార్చిన నీటిని కాకుండా ఇతర నీటిని తాగడంతో పాటు జంక్‌ఫుడ్ తీసుకోవడంతో అస్వస్థకు గురై ఉండవచ్చని వైద్య సిబ్బంది అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. నిరూపయోగంగా మారిన ఆర్ఓ వాటర్‌ప్లాంటును వాడుకలోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## వ్యక్తిగత స్వార్థంతో ఆర్‌బిఎల్‌పై ఆరోపణలు తగదు

### -మహిపాల్ యాదవ్



మాట్లాడుతున్న ఉప సర్పంచ్ మహిపాల్ తదితరులు

**యాలాల నవంబరు 27,ప్రభాతవార్త :** తమ గ్రామానికి సామాజిక సేవలందిస్తున్న రాడికల్ బయో ఆర్గానిక్స్ లిమిటెడ్ (ఆర్‌బిఎల్)పరిశ్రమపై లేని పోనిఆరోపణలు చేయడం మానుకోవాలని యాలాల మండలం జక్కెపల్లి గ్రామ ఉప సర్పంచు మహిపాల్ యాదవ్,టిఆర్ఎస్ నాయకులు గణేష్,యువకులురాజు, నాగరాజు, వెకటప్ప, మల్కప్పలు పేర్కొన్నారు.వ్యక్తిగత స్వార్థం కోసం పదిమందికి ఉపయోగపడే పరిశ్రమపై నీటి,వాయు కాలుష్యం అంటూ ఆరోపణలుచేస్తూ కంపె నీపై పిర్యాదులు చేయడం సబబుకాదని వారు హితువు పలికారు.ఆదివారం వారు మీడియాతో మాట్లాడుతూ ఆర్‌బిఎల్‌పై బురద జల్లే కార్యక్రమాన్ని వారు తీవ్రంగా ఖండించారు.గ్రామాభివృద్దిలో తనవంతు సహాయ సహాకారాలు అందిస్తున్న క్రమంలో వ్యక్తిగత స్వార్థం కోసం పనిగట్టుకొని పరిశ్రమ ప్రతిష్టను దిగజార్చడం హేయమైన చర్యగా వారు అభిర్ణించారు.ఇలాంటివి పునరావృతం అయితే పరినామాలు తీవ్రంగా ఉంటాయని వారు హెచ్చరించారు.

## అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణంపై సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రయాదవ్

**కొడంగల్,నవంబర్ 27ప్రభాతవార్త** కొడంగల్ పట్టణ శివారులోని బండల ఎల్లమ్మ దేవాలయ సమీపంలో అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణానికి సంభందించి ఆదివారం స్దానిక రాఘవేంధ్ర ఫంక్షనహాల్‌లో పట్టణవాసులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో వైద్యులు రవీంధ్రయాదవ్,మాజీ ఎంపీపీ దయాకర్‌రెడ్డిల అద్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో నూతనంగా నిర్మించనున్న ఆలయానికి సంభందించి ఏర్పాట్లపై చర్చించారు.అలాగే ఆలయ నిర్మాణానికి సంభందించి వ్యయంతో పాటు విరాళాల సేకరణ తదితర అంశాలపై భక్తులను అడిగి తెలుసుకున్నారు.డిసెంబర్ 8న ఆలయ నిర్మాణం భూమిపూజతో పాటు డిసెంబర్ 11న అయ్యప్పస్వామి మహపడిపూజ నిర్వహణకు సంభందించిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆలయ నిర్మాణానికి భక్తులు స్వచ్చందంగా ముందుకు వచ్చి తమవంతు సహయ సహకారాలు అందించాలని తెలిపారు.ఈ సందర్బంగా అయ్యప్ప భక్తులు ఉమాపతిగౌడ్,శ్రీనివాస్‌గౌడ్,కానుకుర్తి నర్సి రెడ్డి, కట్కం శివకుమార్‌గుప్త,మధుసుదన్‌రావుయాదవ్,మురారి వశిష్ట,అచ్చుతారెడ్డి, అనంద్‌లాహోటీ, కిషన్ ధాగ,క్రిష్ణయాదవ్, కిట్టుస్వామి,నందారం రాజు,గోపాల్, రాకేష్,భాను,జగదీష్‌ధాగ,పూరి శేఖర్,బాలరంగాచారీ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో చకుముకి జిల్లా స్థాయి పోటీలు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 27, ప్రభాతవార్త:** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ స్థానిక జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించగా మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు హాజరయ్యారు. ఈ పోటీల్లో ప్రభుత్వ ఆంగ్ల మీడియం విభాగంలో తెలంగాణ మోడల్ స్కూల్ కాశీపూర్ విద్యార్థులు ప్రథమ స్థాయిలో నిలిచారు. ప్రభుత్వ తెలుగు మీడియం విభాగంలో జెడ్పిటీసీ దౌల్తాబాద్ విద్యార్థులు గెలుపొందారు. ప్రైవేట్ పాఠశాలల విభాగంలో సెయింట్ అంథోనీ హైస్కూల్ విద్యనగర్ సంగారెడ్డి ప్రథమ స్థానంలో నిలిచింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ సమాజంలో ఉన్న మూడ విశ్వాసాన్ని తగ్గించి శాస్త్రీయ అవగాహన పెంపొందించ చడానికి జనవిజ్ఞాన వేధిక చేస్తున్న కృషిని అభినందించారు.



మీడియాతో మాట్లాడుతున్న యాలాల ఎంపిపి తాళ్లపల్లి బాలేశ్వర్‌గుప్తా

## యాలాల మండలాభివృద్ధికి నిధులు

### -ఒక్కో గ్రామ పంచాయతీకి రూ.50 లక్షలు

### -యాలాల ఎంపిపి బాలేశ్వర్ గుప్తా

**యాలాల నవంబరు 27,ప్రభాతవార్త :** ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి హాయంలో తాండూరు నియోజక వర్గం అన్నిరంగాల అభివృద్దిలో దూసుకుపోతోందని యాలాల ఎంపిపి తాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా పేర్కొన్నారు.ఆదివారం ఎంపిపి యాలాల మండల పరిధిలోని లక్ష్మీనారాయణపూర్‌లో మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు.ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కృషితో తాండూరు అసెంబ్లీకి కనీవిని ఎరుగని రీతిలో ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టడం జరిగిందని తెలిపారు. 8ఏండ్ల తెలంగాణ సర్కార్‌లో ఇంత మొత్తంలో యాలాల మండలానికి నిధులు విడుదల కావడం హర్షనీయమన్నారు.తాండూరు నియోజక వర్గ అభివృద్ధికి రూ.134.50 కోట్లు విడుదల కాగా అందులో యాలాల మండల అభివృద్ధికి రూ.19 కోట్లు విడుదల అయ్యాయని ఎంపిపి పేర్కొన్నారు.మండలంలోని 37 గ్రామ పంచాయతీల అభివృద్ధికి గాను ఒక్కో గ్రామానికి రూ.50 లక్షలు విడుదల చేయడం జరిగిందన్నారు.అంతే కాకుండా యాలాల మండల కేంద్రానికి రూ.కోటి విడుదలైనట్లు బాలేశ్వర్ చెప్పుకొచ్చారు.ఈ నిధులతో గ్రామంలోని ప్రజా సమస్యలు, కనీస,మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతోందని ఎంపిపి వివరించారు. అంతే కాకుండా మండల పరిధిలో రూ.10 కోట్ల వ్యయంతో మార్కెట్ కమిటీ సముదాయం,రూ.2 కోట్ల నిధులతో బిసి భవన నిర్మాణం,రూ.1 కోటి నిధులతో బంజారా భవన్ నిర్మాణాలు పూర్తి చేయడం జరుగుతోందని బాలేశ్వర్‌గుప్తా వెల్లడించారు. ప్రభుత్వం విడుదల చేసిన ఈ నిధులతో యాలాల మండలం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.మండల అభివృద్ధికి ఇంత భారీ మొత్తంలో నిధులు విడుదల చేసేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి,అడిగిన వెంటనే నిధులు విడుదల చేసిన సిఎం కెసిఆర్‌కు ఎంపిపి మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## వెల్లివిరిసిన మతసామరస్యం

### అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసిన ఖాజాపాష



అన్నదాన ప్రభు శ్యామల ఖాజాపాష దంపతులను సన్మానిస్తున్న ఆలయకమిటీ సభ్యులు

**నందిగామ నవంబర్27,ప్రభాతవార్త :** సర్వమతాల సారం ఒక్కటేనని భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిభింబిస్తూ మతసామరస్యాన్ని చాటుకున్నారు.ప్రముఖ సంఘసేవకులు శ్యామల ఖాజాపాష దంపతులు నందిగామ మండలంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం వారు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన అనంతరం స్వాములకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సర్వమతాల సారం ఒక్కటేనని,సబ్‌మాలిక్ ఎక్ అన్నారు.అందరికి మంచి జరగాలని అయ్యప్పను వేడుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా అన్నదాత ప్రభు ఖాజా పాష,శ్యామల దంపతులను ఆలయ కమిటీ నిర్వాహకులు పూలమాలలు వేసి, శాలువాలతో సన్మానించారు.ఈ వేడుకల్లో హారిజీవన్ స్వామి,సుదర్శన్ గౌడ్,మేక్కొండ కుమార్,శ్రీకాంత్ గౌడ్,చించోటి కృష్ణ,అరుణ్,రవి,మధురాపురం ఎంపిటిసి భార్గవ కుమార్ రెడ్డి,చందు,ప్రవీణ్ యాదవ్,అరుణ్, సందీప్, కరుణాకర్, మాధవరెడ్డి,సమీర్,బుచ్చిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న దృశ్యం

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ

**శామీర్‌పేట, నవంబరు 27, ప్రభాతవార్త**

లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన ఎనమైన ముత్యాలు అనారోగ్యంతో ఉండటంతో వైద్య సేవల కోసం సిఎం రిలీఫ్‌ఫండ్ ఆర్థిక సహాయం (చెక్కు) ప్రభుత్వం నుంచి మంజూరు అయినట్లు లక్ష్మాపూర్ గ్రామ సర్పంచు సింగం అంజనేయులు తెలిపారు. ఆదివారం మూడు చింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో బాధితులు ఎనమైన ముత్యాలుకు ప్రభుత్వం నుంచి సిఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక సహాయం 47వేల రూపాయలు మంజూరు కావటంతో ఆ చెక్కును ఆ గ్రామ సర్పంచు అంజనేయులు అందజేశారు. ఆరోగ్యం కోసం ఆర్థిక సహాయం కొరకు ఎనమైన ముత్యాలు ధరఖాస్తు చేసుకోగా ఆర్థిక సహాయం మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు పి.నాగరాజు, మండల టిఆర్ఎస్ ఉపాధ్యక్షులు చిత్తగౌడ్, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు గోపాల్, గ్రామ ఉపాధ్యక్షులు సింగం నరసింహరావు, వార్డు మెంబర్ వై.బాలేశ్, టిఆర్ఎస్ నాయకులు చినలచ్చ శ్రీనివాస్‌గౌడ్, సాయి శ్రీనివాస్‌చారి, పి.గణేశ్, నర్సింగ్‌రావు, తదితరులు పాల్గొన్నాం.

## జిల్లాలో 90 శాతం ధాన్యం కొనుగోలు చేశాం

### -అదనపు కలెక్టర్ రమేష్

**మెదక్ అర్బన్, నవంబర్ 27 ప్రభాతవార్త:**

ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా జిల్లాలో నేటి వరకు 90 శాతం ధాన్యం కొనుగోలు చేశామని అదనపు కలెక్టర్ రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన మాసంలోగా రైతుల నుండి శర వేగంగా ధాన్యం కొనుగోలు చేసి ఏ-గ్రేడ్ ధాన్యం రూ. 2060, సధారణ రకం రూ.2040 మద్దతు ధర చెల్లించామని ఆయన తెలిపారు. మరో వారం, పది రోజుల్లోగా పూర్తి ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో గన్నీ సంచులు, లారీల కొరత వంటి కొన్ని సమస్యలు ఎదురైనా అందరి సహకారంతో వాటిని అధిగమించామన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలకనుగుణంగా ధాన్యం కేంద్రా లకు తేవడం, మిల్లు యజమానాలు హమాలీలను ఎక్కువగా పెట్టుకొని దించుకోవడం, కేంద్రం నిర్వాహకులు, అధికారులు సమన్వయంతో పని చేయడం వల్ల ఇది సాధ్యమైందని అన్నారు. అదేవిధంగా స్థలాభావం ఉన్న శివ్వంపేట, నర్సాపూర్, తూప్రాన్, చేగుంట, వెల్దుర్తి మండలాల ధాన్యాన్ని ఇతర ప్రాంతాలను తరలించడం, మిగితా ధాన్యాన్ని గతంలో మాదిరే గోదాములు, ఇతర ప్రైవేట్ ప్రాంతాలలో నిలువ చేశామని అదనపు కలెక్టర్ రమేష్ తెలిపారు.



గోడ పత్రిక విడుదల చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

## జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 27,(ప్రభాతవార్త):** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లెడు చౌదరిగూడ మండల కార్యదర్శి అంజనేయులు అన్నారు. ఆదివారం మండలంలోని తూంపల్లి గ్రామంలో జిల్లా మహాసభల గోడ పత్రికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మహసభలు కందుకూరు మండల పరిధిలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం నిరంతరం కార్మికుల, కూలీల సమస్యల సాధన కోసం పని చేస్తుందని ఆయన పెర్కొన్నారు. జిల్లా మహాసభలు ఈ నెల 29,30తేదిలలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ మహాసభలకు మండలంలోని అన్ని గ్రామాల్లో గల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దామోదర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రవీందర్, లక్ష్మయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కటుంబానికి చెక్కు అందజేత



చెక్కును అందజేస్తున్న ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి

**మేడ్చల్, నవంబర్ 27, ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని లింగాపూర్ గ్రామ పంచాయతీ కార్మికుడు, పంచాయతీ అనుబంధ గ్రామమైన బర్మాజిగూడకు చెందిన భిక్షపతి ఇటీవల కరంట్ షాక్‌తో మృతి చెందగా అతని కుటుంబానికి విద్యుత్ శాఖ నుంచి రూ. 5 లక్షల ఆర్థిక సహయాన్ని మంజూరి చేసింది. ఆ సహయ చెక్కును ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మేడ్చల్ ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి మృతుడి కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ సంజీవయ్య, పిఎసిఎస్ చైర్మన్ సురేష్‌రెడ్డి, ఎంపిటికి హేమలత, డబిల్‌పూర్ మాజి సర్పంచ్ రాజమల్లారెడ్డి, వార్డు సభ్యులు మల్లమ్మ, కృష్ణవేణి, భూలక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు సత్తయ్య, చంద్రకళ, నాయకులు సంజీవయ్య, మల్లేష్ యాదవ్, వెంకటేష్, విగ్నేష్, సంజీవ, మల్లేష్, మధు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జర భద్రం.. పొంచి ఉన్న ప్రమాదం

### - కుంగిపోయిన మ్యాన్‌హోల్



షాబాద్ దర్గా రోడ్డులో కుంగిపోయిన మ్యాన్‌హోల్‌ను చూపుతున్న కాలనీవాసులు

**షాబాద్, నవంబర్ 27, ప్రభాతవార్త :** బండి నడుపుతున్నావా.... కాలినడకన వెళ్తున్నావా.... రాత్రయిందంటే చాలు జర చూసుకుని వెళ్లాల్సిందే.... కుంగిపోయిన మ్యాన్‌హోల్‌తో పొంచి ఉన్న ప్రమాదంతో భయపడక తప్పదు. షాబాద్ మండల కేంద్రంలో దర్గా రోడ్డులో నిత్యం చాలా వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అలాగే పాదచారులు నిత్యం వస్తూపోతుంటారు. కొన్ని రోజులుగా మ్యాన్‌హోల్‌లు కుంగిపోయి ఉండటంతో ఇటీవలే ఇద్దరు ద్విచక్ర వాహనదారులు కిందపడి దెబ్బలు తాకిన సంఘటనలు ఉన్నాయి. రాత్రి సమయంలో కనపడక పాదచారులు సైతం కింద పడిన సంఘటనలు ఉన్నాయి. కానీ అధికారులు, ప్రజాప్రతినిధులు దీన్ని పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పటికైన అధికారులు మ్యాన్‌హోల్‌ను కొత్తగా వేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ మత్స్యకార సొసైటీల్లో సభ్యత్వం తీసుకోవాలి

**పటాన్‌చెరు, నవంబర్ 27, ప్రభాతవార్త:**

మత్స్యకారల ఆర్థిక అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని, ఇందుకు అనుగుణంగా 18 సంవత్సరాలు నిండిన ముదిరాజులు, గంగపుత్రులు, మత్స్యకార సొసైటీల్లో సభ్యత్వం తీసుకోవాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండల పరిధిలోని చిట్కుల్, లక్డారం గ్రామాల పరిధిలోని చెరువుల్లో ఆదివారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండల పరిధిలోని చిట్కుల్, లక్డారం గ్రామాల పరిధిలోని చెరువుల్లో ఆదివారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి 5 లక్షల 21 వేల చేప పిల్లలను విడుదల చేశారు.

**PUBLIC NOTICE**

Our Client has entered into agreement of sale in respect of Plot bearing No.47/(Southern) Part, admeasuring 200 Sq.Yards, at NRI's First, Sy No.51/1 & 52, Pulimamidi Village, Kandukoor Mandal, Ranga Reddy District., Vide LP No.21/LO/Plg/HMDA/2008, as mentioned in the Schedule hereunder with Patchipulusu Poornavathi, W/o. Patchipulusi Ramesh Babu R/o. Hyderabad. The Client paid substantial amount to her as part sale consideration and ready to complete the sale transaction and get the registration of sale deed. If any one has got claim, interest and objections if any over the said property and transaction, they may contact the undersigned with documentary evidence of their claim within 7 (Seven) days from the date of Publication of this notice. Objections received or raised subsequently shall not be valid and deemed to have been waived and execution and registration of the sale deed will be completed inrespect of the scheduled property in favour of my client or his nominees.

**SCHEDULE OF PROPERTY**

A1l that Part and parcel of the plot bearing no. 47/(Southern) Part, admeasuring 200 Sq.Yards, at NRI's First, Sy. No.51/1&52, Pulimamidi Village, Kandukoor Mandal, Ranga Reddy District., and bounded by: **NORTH:** Plot No.47/p, **SOUTH:** Plot No.48, **EAST:** Plot No.46, **WEST:** 40'-0'Wide Road.

**Sd/- G.KRISHNA**
Advocate
#302, SSBR, B-2, Road No.9,
Mamatha Nagar, Nagole,
R.R.District-68,
**Cell: 9666443699**

